జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 4 - సంచిక: 67 | 3 నవంబర్ 2025 | సోమవారం | 4 పేజీలు



## చేవెళ్లలో..
# ఘోర రోడ్డు ప్రమాదం

- కంకర లోడుతో ఉన్న టిప్పర్ లారీ బస్సు ఢీ : 22 మంది మృతి

(హైదరాబాద్ బ్యూరో, ఇదీ సంగతి)

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద హైదరాబాద్ - బీజాపూర్ రహదారిపై, కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీని తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది ఈ దుర్ఘటన లో 22 మంది  అక్కడికక్కడే మృతి చెందారు , తీవ్ర గాయాలపాలైన పలువురు ప్రయాణికులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. బస్సుమీద కంకర లోడు ఉన్న టిప్పర్ పడడం వల్లే ప్రాణ నష్టం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 70 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

కాగా, పోలీసులు చేపట్టిన సహాయక చర్యల్లో కూడా అపశృతి చోటు చేసుకుంది. చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కాళ్లపైకి జేసీబీ ఎక్కింది. దీంతో తీవ్ర గాయాలైన ఆయనను కూడా చికిత్స నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టు

(హైదరాబాద్, ఇదీ సంగతి)

భారత మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ఎన్నో ఏళ్ల కల నిజం చేసుకుని, తొలిసారి ఐసీసీ ఉమెన్స్ వరల్డ్ కప్-2025 ను ముద్దాడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సారథ్యంలో దక్షిణాఫ్రికాను ఓడించి కప్ గెలుచుకుంది. ఆదివారం ముంబైలో ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో కెప్టెన్ హర్మన్ ప్రీత్ సారథ్యంలో భారత జట్టు ఘన విజయం సాధించింది. 52 పరుగుల తేడాతో ప్రత్యర్థి దక్షిణాఫ్రికా జట్టును ఓడించి కప్ గెలుచుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు సినీ సెలబ్రిటీలు ఎక్స్ వేదికగా టీమిండియాపై ప్రశంసలు కురిపించారు.

రోహిత్ కన్నీళ్లు : ఆదివారం (నవంబర్ 2) అర్ధరాత్రి నవీ ముంబైలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియంలో భారత జట్టు తమ తొలి మహిళల ప్రపంచ కప్ టైటిల్‌ను గెలిచింది. హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలోని టీమ్ చరిత్ర




సృష్టించింది. స్టేడియంలో ఉన్న హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ తన భావోద్వేగాలను అదుపు చేసుకోలేకపోయాడు. అతను కళ్లలో నీళ్లు కనిపించాయి.